ఈశ్వర్‌గౌడ మృతి పార్టీకి తీరని లోటు

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, ఏప్రిల్ 16: బీఆర్ఎస్‌లో ఎల్లప్పుడూ చురుగ్గా ఉంటూ కృష్ణ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వర్‌గౌడ మాలిక్ పటేల్ మృతి పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కృష్ణ మండలం మాజీ వైస్ ఎంపీపీ మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుధవారం ఉదయం కర్ణాటకలోని గదక్ జిల్లా రోనా పట్టణంలోని నివాసంలో డాక్టర్ ఈశ్వర్ గౌడ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు శివరాజ్ పాటిల్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ముస్లిం జేఏసీ వినతి

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డ్ అమిట్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ మక్తల్ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న చేపట్టే ధర్నాలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని కోరుతూ బుధవారం ఉదయం వినతి పత్రం అందజేశారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 16: ఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళా భవన్‌లో నిరుద్యోగ యువతకు ఎస్సై, పోలీసు కానిస్టేబుల్, వీఆర్వో, వీఆర్ఏ, టెట్, డీఎస్సీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ చేత ఉచిత శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్, జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100 కాల్స్‌పై తక్షణమే స్పందించాలి

నారాయణపేట, ఏప్రిల్ 16: డయల్ 100 కాల్స్‌పై తక్షణమే స్పందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో డయల్ 100 సేవల నిర్వహణపై బ్లూ కోట్స్, పెట్రోకార్స్ పోలీసు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత స్థలానికి త్వరగా చేరుకోవాలని విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో సిబ్బంది సేవలు ఎంతో కీలకమన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా భూ తగాదాల కాల్స్ వచ్చినప్పుడు త్వరితగతిన సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో పట్టణ ప్రాంతాలలో గస్తీలు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, డయల్ 100 పెట్రోకార్స్, బ్లూకోర్స్ సిబ్బంది, కంట్రోల్ రూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRL.JUNIOR.CIVIL JUDGE AT WANAPARTHY.
OS.NO.113/2020.
Between:
Janardhan Goud & Others .....Plaintiffs
And
Bangaraiah Goud, died per LR's ...Defendants
To,
NOTICE
Defendant.No.4.
Chandranagulu D/o Late Bangaiah goud, R/o H.No.6-57, Manikonda. Vg., Koilkonda Mdl., Mahabubnagar. Dist.
Take notice of the fact that, Plaintiffs, filed a suit for perpetual injunction in which sent notices to you but on avoiding to receive the same, Hon'ble court orders for steps, such as substitute service of notice to your present in **OS.NO. 113/2020,** Hence, notice given to you through this publication to appear before this Hon'ble court, either in person or through advocate to act on your behalf at **10-30AM** on **05-05-2025,** on your failure, matter will be decided on merits in your absence.
"By order of the Hon'ble court"
NEELI NARSAPPA, Advocate.
H.No.7-2-2/5/A,Parimalagiri, New Premnagar, Mahabubnagar.

అందాల పోటీలను రద్దు చేయాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 16: రాష్ట్రంలో అందాల పోటీల నిర్వహణను రద్దు చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి నమ్రీన్ డిమాండ్ చేశారు. బుధవారం పీవోడబ్ల్యూ, ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను అవమానించే విధంగా మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నారని, ఈ పోటీలతో మహిళలపై అత్యాచారాలు, అవమానాలు పెరుగడాయే తప్ప ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సునీత, మంజుల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

GOOD NEWS TO FARMERS
NAVITHA CROP SCIENCES PVT.LTD.,
భారత ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య ఎస్.ఓ. 2900 (ఇ), తేది. 24-10-2015 - FCO (1985) వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ శాఖ ప్రకారం మేము అనగా నవీత క్రాప్ సైయిన్స్ ప్రవేట్ లిమిటెడ్ ఈ క్రింది తెలిపిన 100% నీటిలో కరిగిపోయే మిశ్రమ ఎరువులను ద్రవ/ గుళికల రూపంలో దిగుమతి / తయారు చేసి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేయగలమని తెలియజేస్తున్నాము.
PRODUCT NAMES : NPK 19.19.19 ; NPKB ; NPK 28:28:00 ; NPK15:08:35 ; NPK 13:40:13 ; NPK 12:51:00 ; NPK 00:24:24+4MgO+6S ; NPK 00:52:34 ; NPK 00:00:50 ; 13:40:13
పై ఎరువులు పంటల అభివృద్ధికి మరియు అధిక దిగుబడుల కొరకు సహకరించును.
MANUFACTURED & MARKETED BY: NAVITHA CROP SCIENCES PVT.LTD.,
H.No. 5-94/g-3/a/1, Injapur (Vi), Abdullapurmet (M), Rangareddy (Dist), Telangana - 501510., Cell : 9963335619, 9573773080.
gmail : navithacropsciencespvtltd@gmail.com

భూ భారతిపై సమగ్ర అవగాహన ఉండాలి

● పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 16: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో తాసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలు, ఇతర రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో చట్టంలోని ముఖ్యాంశాలను వివరించారు. భూ భారతి చట్టం-2025పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. గురువారం నుంచి మండలాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఇందుకు ప్రత్యేక వైఖ ఏర్పాట్లు చేయాలని తాసీల్దార్లకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, డీఏవో వెంకటేశ్, జెడ్పీ సీఈవో వెంకటయ్య, డీసీవో శంకరాచారి, డీఆర్డీవో నర్సింహులు పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యాన్నే కొనాలి

హన్వాడ, ఏప్రిల్ 16: నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం చేసి కొనుగోలు చేయాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. గురువారం మండలంలోని నాయినోనిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి గన్నీ బ్యాగులు లేకపోవడం గమనించి ఇండెంట్ పెట్టి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమేరకు గన్నీ బ్యాగులను సరఫరా చేయాలని పౌరసరఫరాల సంస్థ డీఎంకు సూచించారు. తేమ శాతం యంత్రం పరిశీలించి నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం తీసుకొచ్చి మద్దతు పొందాలని రైతులను కోరారు. అనంతరం ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీవో యశోధ, చెన్నయ్య, ఏపీడీ తదితరులు పాల్గొన్నారు.

నాయినోనిపల్లిలో ధాన్యం పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 16: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఇండ్ల యాక్షన్ ప్లాన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.. మండలంలో ఒక్కొక్క గ్రామాన్ని ఈ పథకానికి ఎంపికచేసి అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు ఇండ్లు మంజూరైన వారికి మొదటి విడుత రూ.లక్ష వారి ఖాతాలలో జమవుతుందని సమాచారం వచ్చిందన్నారు. జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఈ నెల 21వరకు దరఖాస్తుల జాబితా ఎంపీడీవోలకు చేరుతుందని, 30వరకు ఇచ్చిన కోటాకు క్షేత్ర స్థాయిలో సర్వేచేసి ఎంపిక చేయాలని సూచించారు. మే 2గ్రామ పంచాయతీల్లో అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, హౌసింగ్ పీడీ శంకర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, పుర కమిషనర్లు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ

మద్దూర్, ఏప్రిల్16: కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలాన్ని భూ భారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయగా.. గురువారం ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన సందర్భంగా ఖాజీపూర్‌లో సదస్సును ప్రారంభించేందుకు హాజరవుతున్న మంత్రి పర్యటన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. గ్రామంలో రెండు స్థలాలను చూసిన కలెక్టర్ మండల పరిషత్ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలంలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

మండలంలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల సౌకార్యలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలన్నారు.

మంత్రి పర్యటనపై అధికారులతో మాట్లాడుతున్నకలెక్టర్ సిక్తా పట్నాయక్

దరఖాస్తులకు నేడు తుదిగడువు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 16 : మహబూబ్‌నగర్ లోని లెర్నింగ్ సెంటర్‌లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు గణితం, భౌతిక, రసాయన శాస్త్ర, జీవ శాస్త్ర సబ్జెక్టులను బోధించేందుకు అర్హులైన వారినుంచి పార్ట్‌టైం అధ్యాపకులుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ అర్బన్ ఎమ్మార్సీ శ్రీనివాసులు తెలిపారు. అర్హతలను బట్టి వారికి రూ.15వేలు గౌరవ వేతనం చెల్లించబడునని మహబూబ్‌నగర్‌కు చెందిన అభ్యర్థులు నిర్ణీత ఫారంలో నింపిన దరఖాస్తులు, బయోడేటా తోపాటు మెట్టుగడ్డలోని ఎమ్మార్సీలో గురువారం సాయంత్రం 5గంటల్లోగా అందజేయాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు ప్రతిరోజూ 3గంటలపాటు విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

జడ్చర్ల, ఏప్రిల్ 16: మండలంలోని పోలేపల్లి జీపీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై డీఆర్డీవో నర్సింహులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో విజయకుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పోలేపల్లి పంచాయతీలో గతంలో దాదాపు రూ.1.72కోట్లు నిధులు దుర్వినియోగమైనట్లు డీఎల్పీవో విచారణలో తేలింది. ఈ విషయమై త్రిసభ్య కమిటీని నియమించారు. కమిటీ సభ్యులు బుధవారం గ్రామంలో విచారణ చేపట్టి రికార్డులను పరిశీలించారు. అప్పటి సర్పంచ్ తమ వ్యక్తిగత కారణాలతో విచారణకు రాలేదని, అప్పటి కార్యదర్శి విచారణకు హాజరయ్యారు. సర్పంచ్ రాక పోవడంతో విచారణను వచ్చేవారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులపై కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలతో సమీక్షించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి

నారాయణపేట, ఏప్రిల్ 16: మున్సిపల్, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని పంచాయతీ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుధాకర్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన జిల్లా సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు.. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, జీపీ కార్మికులకు రూ. 18వేలు అమలు చేసి ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 4నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే జాతీయ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఆయా సంఘాల నాయకులు సాయిలు, బాలయ్య, చంద్రప్ప, అశోక్, హన్మంతు, ఎర్రన్న, కాశమ్మ, నీలమ్మ పాల్గొన్నారు.

ఎస్సీపీసీఆర్ బృందం పర్యటన

మహబూబ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 16 : స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుల బృందం బుధవారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు వందన గౌడ్, వచన్‌కుమార్, మనిపల్లి చందన, ప్రేమలత అగర్వాల్ ముందుగా శిశుగృహను సందర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నయీమ్ మెడ్సీన్, సీడ బ్ల్యూసీ మాణిక్యప్ప, విజయ్‌కుమార్, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగల కుంటలో.. రాజకీయం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 16: దొంగల కుంట వ్యవహారం రెండు రోజులుగా పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అసలు కుంటనే లేదని పట్టాదారులు అంటుంటే, కుంట లేకపోతే అర్ధరాత్రి పనులు ఎందుకు చేస్తారని మరికొందరు అంటున్నారు. కానీ ప్రభుత్వ శాఖలు గత ప్రభుత్వంలో, ఇప్పటి ప్రభుత్వంలో కూడా మౌనమే సమాధానంగా నిలుస్తున్నాయి. ఇరిగేషన్ శాఖలో సాక్షాలు తారుమారు చేయకముందే అధికారులు విచారణ చేపట్టి కుంటపై నిగ్గుతేల్చాలి. అర్ధరాత్రి 12గంటలకు పాలమూరు పట్టణం క్రిస్టియన్ పల్లి ఎంబీఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో నల్లకుంటను పక్కాగా చదును చేస్తున్నారు. జేసీబీతో చెరువు కట్టను కొంత మేర తొలగించడంతో కుంట సమీప పట్టాదారులు అడ్డుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అధికార పార్టీని అడిగే హక్కు మీకుందా అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధితులు పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేశారు. కొంత సేపటికి రూరల్ ఎస్సై విజయ్ కుమార్ వచ్చి బాధితులను అండగా నిలుస్తానని చెప్పారు. కానీ మీ పని మీరు కానివ్వండి అని చెప్పుకొచ్చారు. దీంతో బాధితులు అసహనం వ్యక్తం చేయడంతో చేసేది తక్కువ పనులు నిలిపివేసి ఎస్సై అక్కడ నుంచి పయనమయ్యారు. దీని అడ్డుకునే నాథుడే లేకుండా పోయారని బాధితులు విలేకరులతో తమ బాధను వ్యక్తం చేశారు.

విద్యార్థినికి అభినందన

జస్వితను అభినందిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 16: కోయిల్‌కొండ మండలం కోతలాబాడ్‌కు చెందిన నర్సింహులు కూతురు జస్విత ఇటీవలే హైదరాబాద్‌లో జరిగిన కూచిపూడి భరతనాట్యం పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అందుకుంది. బుధవారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు.

గల్లంతైన మరో మృతదేహం లభ్యం

బాలానగర్, ఏప్రిల్ 16: మోతీగణపూర్ సమీపంలోని పెద్ద చెరువులో ఈనెల 14న ఇద్దరు గల్లంతైన ఘటనలో బుధవారం మరో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గంగాధర్‌పల్లికి చెందిన శివరాములు (50), యాదగిరి (32) ప్రమాద వశాత్తు నీట మునిగి విషయం తెలిసిందే. అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా మంగళూరం మధ్యాహ్నం శివరాములు మృతదేహం లభ్యం కాగా.. బుధవారం ఉదయం యాదగిరి మృతదేహం లభించినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మృదేహాలను మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించి శవపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

జడ్చర్ల/జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 16: జడ్చర్ల మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులను బుధవారం కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరగా నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అదేవిధంగా కావేరమ్మపేటలోని 2వ వార్డులో ఉన్న బావి నుంచి పట్టణంలోని 1, 2, 11 వార్డులకు మంచినీటి సరఫరా చేసేందుకు 30హెచ్‌పీ బోరు మోటారును ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సారిక, కౌన్సిలర్లు సతీశ్, మహేశ్, ఏఈ గాయత్రి, మిషన్ భగీరథ ఏఈ వినోద్, రామ్మోహన్, నర్సింహులు, యాదయ్య తదితరులు ఉన్నారు.

బాలవికాస ఫౌండేషన్ చేయూత

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 16: పట్టణంలోని 2వ వార్డులో బాలవికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హ్యాండ్‌బోర్ వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. వార్డు ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం తమ వంతుగా బోరు వేయించి చేతిపంపును బిగించామన్నారు. నీటి సదుపాయాన్ని కలిగించటంపై కాలనీవాసులు ఫౌండేషన్ సభ్యులకు ధన్యావాదాలు తెలియజేశారు.

కొనుగోలు కేంద్రాలతో రైతుకు మేలు

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఏప్రిల్ 16: రైతులు తమ పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని, కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రంతోపాటు, కురుమూర్తి, అల్లీపుర్‌లో బుధవారం యాసంగి కాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చింతకుంటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, ఏప్రిల్ 16: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ మాడెమోని నర్సింహులు కోరారు. మండలంలోని రుద్రారం రైతువేదిక వద్ద సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హరలింగం, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్ నాయక్, ఏవో గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, ఏప్రిల్ 16: మండలంలోని నంచర్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో నరేందర్, సీఈవో ఆశన్న, ఏఈవో మౌనిక, నాయకులు నారాయణ రైతులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 16: స్వామి వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మెగా జాబ్‌డ్రైవ్-25 పేరిట నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. జన్నాట్, క్యామెల్ క్యూ, మెడ్‌ప్లస్, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ గ్రూప్, ఫాక్స్ కాన్ మొదలైన మొత్తం 13 కంపెనీల హెచ్ఆర్‌లు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 92 మంది విద్యార్థులు వివిధ కంపెనీల నుంచి ఆఫర్ లెటర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ ఎస్వీ డీలో విద్యతోపాటు బంగారు భవిష్యత్తు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఫణిప్రసాద్‌రావు, డైరెక్టర్ సయ్యద్ ఇబ్రాహీం ఖలీల్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎస్వీడీసీ ప్రిన్సిపాల్, ప్రతినిధులు

రుణాలు సకాలంలో చెల్లించాలి

భూత్పూర్, ఏప్రిల్ 16: బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సిర్డ్ సంస్థ జిల్లా కార్యదర్శి కురుమూర్తి కోరారు. బుధవారం మండలంలోని హన్సాపూర్‌లో ఆర్‌బీఐ ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు చైతన్యమైతే సమాజమే చైతన్యమవుతుందన్నారు. బ్యాంకులో పొదుపు ఖాతాలో పెద్ద మొత్తంలో మోసాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రధాన కారణం అక్షరాస్యత లేకపోవడమేనన్నారు. అందరూ చదువుకోవాలని కోరారు. అదేవిధంగా ఫోన్లలో వచ్చేవాటికి స్పందించి ఓటీపీలను చెప్పడం కూడా పెద్ద తప్పన్నారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్, ఆర్పీ శశికళ, కళా జాత బృందం నారాయణ, శివ, మహేశ్వరి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 16: జాతీయ సేవా పథకంలో భాగస్వామ్యం కావడం విద్యార్థి జీవితంలో మరచిపోలేదని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎన్ఎస్ఎస్-4 ఆధ్వర్యంలో చిన్నదర్పల్లిలో చేపట్టిన ప్రత్యేక వేసవి శిబిరం బుధవారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మాఅనురాధ, ప్రోగ్రాం అధికారి ఇమ్మానియేల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభకు భారీగా తరలిరావాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్

● రజతోత్సవ సభ వాల్‌పోస్టర్